క్లుప్తంగా

గోశాలకు ఎండు గడ్డి వితరణ



గోశాలకు ఎండు గడ్డిని అందజేస్తున్న మల్లేష్

సిరికొండ: కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలం మద్దికుంట అడవుల్లో కొలువైన ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద గోశాలకు తాళ్లరామడుగు గ్రామానికి చెందిన మల్లేష్ అనే భక్తుడు ఎండు గడ్డిని వితరణ చేశారు. తన పొలంలో కోత కోసిన గడ్డిని కట్టలు కట్టించి, ట్రాక్టర్ గడ్డిని గోశాలకు సోమవారం అందించారు. గడ్డిని అందించిన మల్లేష్ కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

సుభాష్‌నగర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ధన్‌పాల్ లక్ష్మీబాయి, విఠల్‌గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని పులాంగ్ చౌరస్తాలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ బాధ్యులు ధన్‌పాల్ ప్రణయ్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ కల్పించారని తెలిపారు. మహనీయుల జయంతులు, వర్ధంతులు జరపడానికే పరిమితం కాకుండా నేటి యువతరం అంబేడ్కర్ ఆశయసాధనకు, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు ..



చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

డిచ్‌పల్లి: ధర్మారం(బి), సుద్దులం గ్రామాల్లో సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ డెలిగేట్ వాసుబాబు మాట్లాడుతూ.. ఎంతోమంది పేదల జీవితాల్లో సీఎంఆర్ఎఫ్ వెలుగులు నింపుతోందన్నారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు సురేందర్‌రెడ్డి, సాయిబాబా, పిచ్చేశ్వరరావు, మురళి, గంగాధర్, సాయరెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, భూషణ్, సోమనాథ్, వీడీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలం పడకల్‌లో..



చెక్కులను అందజేస్తున్న నాయకులు

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పది మంది లబ్ధిదారులకు రూ.3 లక్షల 12వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు విఠల్, నాయకులు పురుషోత్తం రెడ్డి, అరుణ్, సుధీర్, బండారి నాగేష్, బొండ్ల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి వేసవి శిక్షణ శిబిరాలు

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో గల గంగాస్థాన్ ఫేజ్–2 శ్రీరామకృష్ణ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో బాల బాలికలకు వ్యక్తిత్వ వికాస, వేసవి కాల శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ సేవా సమితి కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24 నుంచి ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యార్థులకు మెడిటేషన్, ప్రార్థన, డ్రాయింగ్, యోగా, కూచిపూడి డ్యాన్స్, కరాటే, చెస్, ఇతరత్రా కళలను నేర్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి రూ.1500 చెల్లించాలని, అల్పాహారం ఇస్తున్నట్లు వారు వివరించారు. ఆసక్తి గల 5వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు అర్హులన్నారు. ఇతర వివరాలకు 9573390526, 9848151232, 6309394774 సంప్రదించాలన్నారు.

కుస్తీ పోటీలు



న్యాల్‌కల్‌లో కుస్తీ పడుతున్న మల్లయోధులు

మోపాల్: న్యాల్‌కల్‌లో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. పోటీలకు చుట్టుపక్కల గ్రామాలతోపాటు ఇతర మండలాలు, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి మల్లయోధులు తరలివచ్చారు. విజేతలైన మల్లయోధులకు నగదు, ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. అంబేడ్కర్ సంఘం, గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

త్వరలో గాంధీగంజ్ సుందరీకరణ!

- అంచనాలు సిద్ధం చేస్తున్న మార్కెటింగ్ శాఖ
- పూర్వవైభవం తీసుకొచ్చేలా ప్రణాళికలు
- 2018లో శ్రీకారం చుట్టినా.. అడుగు ముందుకు పడని వైనం



నిజామాబాద్ నగరంలోని గాంధీ గంజ్

సుభాష్‌నగర్: జిల్లా కేంద్రానికే తలమానికంగా నిలుస్తున్న గాంధీగంజ్ సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన గడియారం, క్లాక్ టవర్‌కు ప్యాచ్‌వర్కులు, రంగులు వేయడానికి అవసరమైన అంచనాలను మార్కెటింగ్‌శాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారు. నెల రోజుల్లో టవర్‌కు మరమ్మతులు చేపట్టి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కాగా 2018లో గాంధీగంజ్‌ను సుందరీకరించేందుకు రూ.75 లక్షలతో పనులు ప్రారంభించినా.. అడుగు ముందుకు పడలేదు. కేవలం ఫౌంటెయిన్ పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేశారు.

చారిత్రక కట్టడం..

1905లో నాలుగు ఎకరాల స్థలంలో సిర్నాపల్లి సంస్థానాధీశురాలు శీలం జానకీబాయి గాంధీగంజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రెండు ముఖద్వారాలు, మధ్యలో గడియారం (క్లాక్ టవర్), పెద్ద గంట ఏర్పాటు చేశారు. చారిత్రక గాంధీగంజ్ జిల్లాకేంద్రానికే ఐకానిక్‌గా ఉండేది. మొదట ఆ మార్కెట్‌ను మహబూబ్ గంజ్‌గా పిలిచేవారు. కాలక్రమేణ గాంధీగంజ్‌గా మారింది. 1905 కంటే ముందే వ్యాపారులను జానకీబాయి ఆహ్వానించి స్థలాలు కేటాయించారు. ఇతర ప్రాంతాల నుంచి సుమారు 60 మంది వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. పంట ఉత్పత్తులను విక్రయించేందుకు అనుగుణంగా షెడ్ల నిర్మాణం చేపట్టారు. 1905 నుంచి 1980 వరకు అక్కడే మార్కెట్ కొనసాగింది. ఆ మార్కెట్‌లో జనవరి 29, 1938 నుంచి నిజాం ప్రభుత్వ మార్కెటింగ్ చట్టం అమలైంది. బెల్లం, ఉల్లిగడ్డ, మొక్కజొన్న, పత్తి, మిర్చి, వరి ధాన్యం, వేరుశనగ, పసుపు, ఎల్లిగడ్డ, చింతపండుతో పాటు అన్నిరకాల పంట ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరిగేవి.

ప్రత్యేక ఆకర్షణగా గడియారం..

గడియారాలు ప్రాచుర్యం లేని రోజుల్లో గాంధీగంజ్‌లో ఏర్పాటు చేసిన మెకానికల్ గడియారం(క్లాక్ టవర్) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నగరమంతా కన్పించేలా టవర్‌కు నాలుగు వైపులా నాలుగు గడియారాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేశారు. దీనికనుగుణంగా నగర నలుమూలలకు వినపడేలా పెద్ద గంటను బిగించారు. అక్కడి సిబ్బంది ప్రతి గంటకొకసారి ఎన్ని గంటలైతే అన్ని సార్లు గంటను మోగించేవారు. దీంతో అప్పట్లో నగరవాసులు సమయాన్ని అలా గుర్తించేవారు.

మరమ్మతులు చేపడుతాం..



గాంధీగంజ్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తున్నాం. టెక్నాలజీతో కూడిన గడియారం, టవర్‌కు ప్యాచ్‌వర్కులు, రంగులు వేసేందుకు అవసరమైన అంచనాలను సిద్ధం చేశాం. త్వరలో పనులు చేపట్టేలా చర్యలు చేపడుతున్నాం. చారిత్రాత్మక కట్టడంతో జిల్లా కేంద్రానికి కొత్త శోభ చేకూరనుంది.

– ముప్ప గంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, నిజామాబాద్

‘తెలంగాణ అభివృద్ధికి బీజేపీ అడ్డు’



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

నిజామాబాద్ రూరల్: తెలంగాణ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. సోమవారం రూరల్ మండలంలోని కాలూరులో ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డితో కలిసి జై బాపు, జైసంవిధాన్, జై భీమ్ నినాదంతో ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ నాయకులు మతపరంగా, కులపరంగా చిచ్చుపెట్టి రాజ్యాంగానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం రాహుల్ గాంధీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గతంలో పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం వల్ల కలిగే నష్టాల గురించి ఇంటింటికి తిరుగుతూ వివరించాలని కార్యకర్తలకు సూచించారు.

రాష్ట్రంలోనే సన్నబియ్యం పంపిణీ: ఎమ్మెల్యే భూపతిరెడ్డి

దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ షాపుల ద్వారా అర్హులైన వారికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. కాలూరులో ఆయన మాట్లాడుతూ.. మూడు మతాలకు బైబిల్, ఖురాన్, భగవద్గీత ఎంత ముఖ్యమో దేశానికి రాజ్యాంగం అంతే ముఖ్యమన్నారు. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేసేవారని వ్యాఖ్యానించారు. ఇది గ్రహించిన ప్రజలు 240 సీట్లకే బీజేపీని పరిమితం చేశారన్నారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ప్రస్తుతం రేషన్‌కార్డుల కోసం అప్లికేషన్ పెట్టుకున్నవారికి రెండు నెలల్లో రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. అనంతరం కాలూరులోని ఎస్సీవాడలో నివసిస్తున్న అన్నం రఘు అనే వ్యక్తి ఇంట్లో రేషన్ బియ్యంతో సహపంక్తి భోజనం చేశారు. అంతకు ముందు పలుచోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హుందాన్, నుడా చైర్మన్ కేశవేణు, రాంపూర్ సొసైటీ చైర్మన్ తారాచంద్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్‌గౌడ్, బాగిర్తి బాగారెడ్డి, అగ్గు భోజన్న, మాజీ కార్పొరేటర్ కొర్వ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



కాలూరు ఎస్సీవాడలో సన్న బియ్యంతో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేతలు

అంబేడ్కర్ ఆశయం అనుసరణీయం

సాక్షి నెట్‌వర్క్:నగరంతో పాటు రూరల్ నియోజకవర్గం పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంత్యోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు, వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన మార్గం అనుసరణీయమన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన కృషి వల్లే బలహీనవర్గాలన్నీ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. అంబేడ్కర్ అందరివాడని వ్యాఖ్యానించారు.



సిరికొండ మండలం రావుట్లలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో గ్రామస్తులు



డిచ్‌పల్లి మండల కేంద్రంలో .. బీజేపీ నాయకులు



హైదరాబాద్‌లో.. జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్ రావు



ధర్పల్లిలో .. బీఆర్ఎస్ నాయకులు



ధర్పల్లిలో..



తెయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ..



సిరికొండ మండలం గడ్కోల్‌లో ..



జీజీ కళాశాలలో .. పీడీఎస్‌యూ నాయకులు



తాడెంలో ఈ-తరం యూత్ ఆధ్వర్యంలో..



పులాంగ్ చౌరస్తా వద్ద నివాళులర్పిస్తున్న టీఎన్జీవోస్ జిల్లా నేతలు



నిజామాబాద్ మార్కెట్ కమిటీలో ..చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది..



మోపాల్ ఎంపీడీవో కార్యాలయంలో ..



మంచిప్పలో .. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నాయకులు, గ్రామస్తులు



జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో.. ఆర్ఎం జ్యోత్స్న, సిబ్బంది



నగరంలో జార్జిరెడ్డి వర్ధంతి, అంబేడ్కర్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నేతలు

అంబేడ్కర్ కలలుగన్న సమాజ స్థాపనకు కృషి

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

సుభాష్‌నగర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి, పులాంగ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈసందర్భంగా పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ..అంబేడ్కర్ కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని కొనియాడారు. దేశంలో ప్రతి రాజకీయ పార్టీపై అంబేడ్కర్ ప్రభావముందని, దళిత ఓట్ల కోసమే కానీ సమాజ అభ్యుదయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. అవకాశం వచ్చిన ప్రతిసారి డాక్టర్ అంబేడ్కర్ వారసత్వాన్ని బీజేపీ గౌరవించిందని, 1990లో బీజేపీ మద్దతుతో ఉన్న ప్రభుత్వం ఆయనకు అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేసిందని గుర్తు చేశారు. అంబేడ్కర్ జీవితానికి సంబంధించి ఐదు ప్రధాన ప్రదేశాలను గుర్తించి పంచతీర్థాలుగా అభివృద్ధి చేసిందన్నారు. ఆన్‌లైన్ పేమెంట్స్‌కు వినియోగించే భీమ్ యాప్‌ను అంబేడ్కర్ పేరు మీద కేంద్రం విడుదల చేసిందన్నారు. నాయకులు మాదాసు స్వామి యాదవ్, పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, లింగంపల్లి లింగం, సందీప్, నారాయణ యాదవ్, ఇప్పకాయల కిషోర్, గడ్డం రాజు, ఆనంద్‌రావు, తారక్ వేణు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

కొత్త స్తంభం ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

సిరికొండ: కొండూర్, పెద్దవాల్గోట్ గిర్ని చౌరస్తా మధ్యన పొలాల్లో వంగిపోయిన ఇనుప స్తంభం స్థానంలో కొత్త సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ‘ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం’ శీర్షికతో సాక్షిలో సోమవారం కథనం ప్రచురితమైంది. కథనానికి ట్రాన్స్‌కో సిరికొండ సెక్షన్ ఏఈ దాసరి చంద్రశేఖర్ స్పందించారు. వంగిపోయిన ఇనుప స్తంభాన్ని తొలగించి కొత్త సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు.



కొత్తగా ఏర్పాటు చేసిన స్తంభం

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	93,700	వెండి(కిలో)	99,500
22 క్యారెట్స్	86,487	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	12	24
కాకరకాయ	50	90	గోబిపువ్వు	40	60
వంకాయ	12	24	బీట్‌రూట్	20	40
పాలకూర	25	50	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జాక్(తెలుగు)-10.45, 1.30, 4.20, 7.20, 10.20

స్క్రీన్-2 గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-1.40, 10.20

ఫలక్‌నుమా దాస్(తెలుగు)-4.30

అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి(తెలుగు)-7.30

స్క్రీన్-3 జాట్(హిందీ)-11.00, 1.40, 7.30

అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి -4.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-10.40, 1.35, 7.15, 10.10

మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-4.30

స్క్రీన్-2 జాక్(తెలుగు)-10.20, 1.15, 4.10, 7.05, 10.00

స్క్రీన్-3 జాట్(తెలుగు)-10.00, 1.10, 4.20, 7.30, 10.40

స్క్రీన్ -4 అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి -10.05, 1.10, 4.15, 10.25

ఫలక్‌నుమా దాస్(తెలుగు)-7.15

లలితామహల్ జాక్ (తెలుగు)

దేవి గుడ్ బ్యాడ్ అగ్లీ (తెలుగు)

నటరాజ్ జాట్(హిందీ), విజయ్ మ్యాడ్ స్క్వేర్

అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: నాగారం మాల సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా నాగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజ్, జిల్లా కార్యదర్శి నాంది వినయ్ కుమార్, ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, అమృత్, స్థానిక కార్పొరేటర్లు సాయి వర్ధన్, వెల్డింగ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు



నాగారంలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాల సంఘం నేతలు

అంబేడ్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

నిజామాబాద్ నాగారం: ప్రపంచ మేధావి అంబేడ్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని, వ్యక్తి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని అందుకోసం ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని ఏసీపీ రాజావెంకటరెడ్డి అన్నారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సోమవారం వర్ని చౌరస్తాలో వర్ని రోడ్డు మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో వర్ని రోడ్డు మాల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రామచంద్ర గైక్వాడ్, ముత్యాల మారుతి, నగర మాజీ మేయర్ దండు నీతూ కిరణ్, దళిత నాయకులు పాల్గొన్నారు.



పులాంగ్ వద్ద పంచశీల జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి, మాల సంఘం నాయకులు